# బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే..



మైనార్టీ నాయకులకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్

- బీఆర్ఎస్‌కు ఏ పార్టీతో పొత్తు లేదు
- 2014నుంచి సొంతంగా పోటీ చేస్తున్నం
- మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ విశేష కృషి
- బీఆర్ఎస్‌కు మద్దతు హర్షణీయం
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 19: బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని.. బీఆర్ఎస్‌కు ఏ పార్టీతోనూ పొత్తు లేదని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు సమక్షంలో కాంగ్రెస్ జిల్లా మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఫయాజ్ ఆధ్వర్యంలో 300మంది, టీడీపీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సలీం ఆధ్వర్యంలో 50మంది, కాంగ్రెస్ పట్టణ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫర్వేజ్ ఆధ్వర్యంలో 30మంది, కాంగ్రెస్ మైనార్టీ నేత యూనస్ ఆధ్వర్యంలో 30మంది ఆదివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బీజేపీలో కలుస్తుందని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తుందన్నారు. గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీకి కాంగ్రెస్ మద్దతునిచ్చిందని ఆరోపించారు. లేకుంటే ఆదిలాబాద్, నిజామాబాద్, సికింద్రాబాద్, కరీంనగర్ ఎంపీ స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచేదన్నారు. పొన్నం ప్రభాకర్, మధుయాష్కీకి డిపాజిట్ రాలేదంటే.. దాని అంతరార్థం కాంగ్రెస్, బీజేపీకి మద్దతు ఇచ్చినట్లేనన్నారు. ఈ విషయమై ప్రజల్లో చర్చ పెట్టాలని సూచించారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్ఎస్‌యూ నుంచి ఆర్ఎస్ఎస్, కమ్యూనిస్టులు, బీజేపీ, కాంగ్రెస్ అన్ని పార్టీల వద్దకు వెళ్లి రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. నాడు చెప్పిన విధంగానే ఏ పార్టీతో పొత్తు లేకుండా 2014నుంచి బీఆర్ఎస్ సొంతంగా పోటీ చేస్తున్నదని తెలిపారు. సిరిసిల్లలో ముస్లింలంతా బీఆర్ఎస్‌కు ఇచ్చిన సంపూర్ణ మద్దతు దేశమంతా తెలియాల్సిన అవసరం ఉందన్నారు. స్వరాష్ట్రంలో ముస్లింల సంక్షేమానికి విశేష కృషి చేశామన్నారు. పేదింటి ఆడబిడ్డల వివాహానికి షాదీముబారక్ ద్వారా లక్షానూటపదహారు రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. ముస్లిం పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సిరిసిల్లలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలకు బాటలు వేస్తున్నారన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు. కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో.. అన్న నినాదంతో చేసిన ఉద్యమంలో పోలీసులు అరెస్ట్ చేసి జైళ్లో పెట్టిన సందర్భాలు అనేకమన్నారు. శ్రీకాంతాచారి వంటి యువకుడు పెట్రోల్ పోసుకొని చనిపోయాడన్నారు. ఇలా వందల మంది యువకులు చనిపోయారన్నారు. దీంతో భయపడిన కాంగ్రెస్ పార్టీ 2009లో తెలంగాణ ఇస్తున్నట్లు ప్రకటన చేసిందని, ఆంధ్రోళ్లు ఒత్తిడి చేస్తే ఇచ్చిన తెలంగాణ ప్రకటనను రద్దు చేసింది సోనియా గాంధీ అని తెలిపారు. ఈ విషయం ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నేడు కాంగ్రెస్ వాళ్లు వచ్చి.. తెలంగాణ మేమిచ్చినం అని చెబుతున్నారని.. కానీ మనం కొట్లాడి సాధించుకున్న విషయం వాళ్లకు చెప్పాలన్నారు. తెలంగాణ ఇవ్వమంటే నాటి ముఖ్యమంత్రి రాష్ట్రం వస్తే కరెంటు కోతలు వస్తాయన్నారన్నారు. కానీ నేడు రాష్ట్ర వ్యాప్తంగా 24గంటలు కరెంట్ ఇవ్వడంతో వ్యవసాయం పండుగలా మారిందన్నారు. 60ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఒక్క ఎస్సారెస్పీ ప్రాజెక్టును మాత్రమే కట్టిందని విమర్శించారు. స్వరాష్ట్రంలో కేసీఆర్ గోదావరి నదిపై ఐదు ప్రాజెక్టులు నిర్మించారని తెలిపారు. తెలంగాణ నేడు అభివృద్ధి వైపు వెళ్తుందన్నారు. నాడు కాంగ్రెస్ పాలనలో కర్ఫ్యూలు లేని రోజులు లేవన్నారు. గులాబీ జెండా నాయకత్వంలో శాంతియుత వాతావరణంలో పాలన సాగుతుందన్నారు. నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడానికి, చెన్నారెడ్డిని దింపడానికి హైదరాబాద్‌లో అల్లర్లు సృష్టించి 300మందిని చంపారని కాంగ్రెస్ నేతలే చెప్పారన్నారు. దేశంలో అల్లకల్లోలం సృష్టించింది కాంగ్రెస్ పార్టీ అని, మతోన్మాదం సృష్టించింది బీజేపీ అని మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సెక్రటేరియేట్‌లో అన్ని మతాల దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. ముస్లింలంతా ఏకమై బీఆర్ఎస్ పార్టీకి ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మసీదు కమిటీ అధ్యక్షుడు సలీం, మాజీ అధ్యక్షులు యూసుఫ్, సత్తార్, మైనార్టీ నాయకులు సయ్యద్ సాధిక్, మహమూద్, సొహైల్, రఫియొద్దీన్, సయ్యద్ అక్రం, అంజద్, కౌన్సిలర్ సయ్యద్‌సీమాబేగం, మాజీ కౌన్సిలర్ సయ్యద్‌తస్లీం, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి

- వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు



అంబేద్కర్ సంఘంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ

వేములవాడ, నవంబర్ 19: అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకురావాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సూచించారు. ఆదివారం సంఘం భవనంలో సంఘం పెద్దమనిషి కుమ్మరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు చల్మెడకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. అనంతరం సంఘం సభ్యులను ఉద్దేశించి చల్మెడ లక్ష్మీనరసింహారావు మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కృషితోనే నేడు దేశంలోని అన్నివర్గాల ప్రజలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు వస్తున్నాయని, నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. యువత అనుకుంటే సాధించలేనిది ఏమిలేదని సూచించారు. అసంపూర్తిగా ఉన్న సంఘం భవనాలకు నిధులు మంజూరు చేయాలని కోరారు. గెలిచిన వెంటనే సంఘం భవనాల పూర్తి నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తానని హామీఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, నాయకులు గూడూరి మధు, నామాల లక్ష్మీరాజం, ముద్రకోల వెంకటేశం, నాయకులు పెంట రాములు, పెంట శంకర్, పెంట రాజయ్య, పెంట చంద్రయ్య, సావనపల్లి శ్రీధర్, పెంట నారాయణ, గాజుల పోశెట్టి, పెంట పోచయ్య, దుర్గయ్య, సంతోష్, సావనపల్లి శేఖర్, శ్రీను, కుమ్మరి లక్ష్మీరాజం, నర్సయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## మంత్రి కేటీఆర్‌కు భారీ మెజార్టీ అందించాలి

- సెస్ చైర్మన్ చిక్కాల రామారావు

సిరిసిల్ల రూరల్, నవంబర్19: మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. తంగళ్లపల్లి మండలకేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు చెన్నమనేని వెంకట్రావ్, ఎర్ర రాజు ఫౌండేషన్ అధ్యక్షుడు ఎర్ర వినయ్ ఆధ్వర్యంలో జిల్లెల్ల నుంచి 50మందికి పైగా యువకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా, ఆయన కండువా కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని చిక్కాల రామారావు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ పడిగెల మానస, ఏఎంసీ డైరెక్టర్ రోజా, నాయకులు పడిగెల రాజు, బైరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.



తంగళ్లపల్లిలో కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సెస్ చైర్మన్ చిక్కాల రామరావు

## వివాహ వేడుకల్లో సంతోష్‌కుమార్



అన్నల్‌దాసు రాజు కూతురు వివాహ వేడుకల్లో రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్

సిరిసిల్ల టౌన్, నవంబర్ 19: సిరిసిల్లలోని కే కన్వెన్షన్‌హాల్‌లో ప్రముఖ వ్యాపారి అన్నల్‌దాస్ రాజు–అరుణ దంపతుల కూతురు శ్రీనిత్య–విహార్ వివాహం ఆదివారం జరిగింది. ఈ వేడుకకు రాజ్యసభ సభ్యుడు జోగినపల్లి సంతోష్‌కుమార్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అలాగే బీఆర్ఎస్ రాష్ట్ర నేత చీటి నర్సింగరావు, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## సల్లంగసూడు పోచమ్మతల్లీ..

- ఆలయంలో ఎమ్మెల్యే సుంకె పూజలు

బోయినపల్లి, నవంబర్ 19: సల్లంగసూడు పోచమ్మతల్లీ.. అంటూ బోయినపల్లి మండలం నర్సింగాపూర్‌లోని ఆలయంలో చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా ఆదివారం గ్రామస్తులంతా పోచమ్మ బోనాలు నిర్వహించారు. ఈ వేడుకకు సుంకె రవిశంకర్ హాజరై, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పండితులు ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఇక్కడ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, తదితరులు ఉన్నారు.



నర్సింగాపూర్‌లోని పోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

## అబద్ధాలను నమ్మకండి.. అభివృద్ధిని చూడండి

- అధికారం కోసమే ప్రతిపక్షాల ఆరోపణలు
- నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి
- మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా జగదాంబతండా, దమ్మన్నపేటలో ఎన్నికల ప్రచారం



దమ్మన్నపేట గ్రామంలో సిరిసిల్ల బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఓటు అభ్యర్థిస్తున్న నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, నాయకులు

గంభీరావుపేట, నవంబర్ 19: 'అధికారం కోసమే ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని.. ఆ పార్టీల నాయకులు చెప్పే అబద్ధాలను నమ్మకండి.. తొమ్మిదిన్నర ఏండ్లలో బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధి చూడండి'.. అని నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా జగదాంబతండా, దమ్మన్నపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరిస్తూ, మంత్రి కేటీఆర్‌కు మద్దతుగా ఇంటింటా ఓట్లు అభ్యర్థించారు. అనంతరం గ్రామకూడలి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో ఒక్కటైనా కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారా.. అని ప్రశ్నించారు. దేశంలోని ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతుంటే.. జాతీయ పార్టీలు తెలంగాణలో అధికారం కోసం బూటకపు మ్యానిఫెస్టోతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధపడుతున్నాయని మండిపడ్డారు. ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉద్యమం చేయని ప్రతి పక్ష పార్టీల నాయకులు, ఇప్పుడు అధికారం కోసం మాత్రమే పోటీ పడుతున్నారని ఆరోపించారు. జరిగిన అభివృద్ధిని చూసి మంత్రి కేటీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఒక్క దమ్మన్నపేటలో 1,533మంది ఉండగా, 1525మందికి ఆయా పథకాల ద్వారా లబ్ధి చేకూరడం బీఆర్ఎస్ పాలనకు నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొత్తింటి హన్మంతరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామిగౌడ్, సర్పంచులు అజ్మీరా బాల్య, సిరిగిరి లక్ష్మి, ఉపసర్పంచ్ అరుట్ల అంజిరెడ్డి, ఎంపీటీసీ మూడావత్ కవిత, ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు అంబర్‌సింగ్, నాయకులు కొమిరిశెట్టి లక్ష్మణ్, వంగ సురేందర్‌రెడ్డి, గంద్యాడపు రాజు, నాగపురి బాలరాజుగౌడ్, కోల రాజు, వేణు, చెవుల మల్లేశం, బీమ్లానాయక్, రాజిరెడ్డి, చంద్రమౌళి, మోహన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.